ఈ–పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 03 -12-2024

జనరల్


1

## మళ్లీ హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..షెడ్యూల్ ఫిక్స్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 2:** కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ లో పర్యటించిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మళ్లీ తెలంగాణకు రానున్నారు. రెగ్యులర్ షెడ్యూల్ లో భాగంగా శీతాకాల విడిది కి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఉన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ముర్ము రానున్నారు. రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఈ నెల 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు.. ఆమె హైదరాబాద్ లో ఉండనున్నారు. అలాగే ఈ నెల 21న తెలంగాణలో శీతాకాల విడిది ముగించుకొని.. నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ద్రౌపది ముర్ము వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా రాష్ట్రపతి రాకతో ఈ నెల 16 నుంచి 21 వరకు నగరంలోని పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అలాగే అధికారులు కూడా ఇప్పటికే భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

### ట్రాఫిక్ కష్టాలకు చెక్.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండో అతి పెద్ద ఫ్లైఓవర్..



2లో

### దేవుడా ఆ తల్లికి ఎందుకంత శిక్ష వేశావ్..?.. పాపం... మాటలకందని విషాదం ...



3లో

### మరికాసేపట్లో పెండ్లి.. పీటలపై పెళ్లి కొడుకు ఏం చేశాడంటే...!



3లో

### పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకు తేదీలు ఖరారు..



3లో

# త్రివేణి సంగమంగా బాపూ ఘాట్..

- 300 అడుగుల ఎత్తుతో గాంధీ విగ్రహం..
- అతిపెద్ద వీల్ ఆఫ్ లైఫ్ జెయింట్ వీల్..!




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2 :** రాష్ట్ర ప్రభుత్వం మూసీ ఒడ్డున బాపూ ఘాట్ అభివృద్ధి చేసేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ ప్రమాణాలతో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేయనుండగా.. అక్కడ మూసీ, ఈసా, గోదావరి నదులు కలుస్తున్నందను త్రివేణి సంగమంగా డెవలప్ చేసేందుక సిద్ధమయ్యారు. ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహంతో పాటుగా.. అతిపెద్ద వీల్ ఆఫ్ లైఫ్ జెయింట్ వీల్ సైతం నిర్మించనున్నారు.మూసీ మురికిని వదిలించి మంచినీరు పారేలా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అందుకు అనుగుణంగా చర్యలు సైతం చేపట్టారు. మూసీ నది అభివృద్ధి కార్పొరేషన్, హైడ్రా, హెచ్ఎండీఏ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్.. ఇలా అన్ని శాఖల సమన్వయంతో మూసీకి పునరుజ్జీవం తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.

మూసీ సుందరీకరణలో భాగంగా.. మూసీ ఒడ్డున అతిపెద్ద గాంధీ విగ్రహం ప్రతిష్ఠించను న్నట్లు సీఎం వెల్లడించారు.

బాపూ ఘాట్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌ల వరకు 21 కి.మీ. మేర నది పునరుజ్జీవం పేరుతో అభివృద్ధికి ప్రతిపాదిం చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు సిద్ధమైంది. గోదావరి నది నుంచి మళ్లించే నీటితోపాటు మూసీ, ఈసీ నదుల నీళ్లు బాపూ ఘాట్ వద్ద కలుస్తున్నందున.. దీనిని త్రివేణి సంగమంగా అభివృద్ధి చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. బాపూ ఘాట్ అభివృద్ధికి ప్రభుత్వం రెండు డీపీఆర్‌లు సిద్ధం చేసినట్లు సమాచారం. బాపూ ఘాట్ వద్ద భూసేకరణ కోసమే రూ.700 కోట్ల -రూ.800 కోట్ల వరకు వ్యయం చేయాల్సి వస్తుందని అంచనా వేస్తున్నారు.కాగా, బాపూ ఘాట్ వద్ద 300 అడుగుల ఎత్తుతో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. అతిపెద్ద వీల్ ఆఫ్ లైఫ్ (జెయింట్ వీల్) సైతం నిర్మించేందుకు సిద్ధమయ్యారు. త్రికోణ పేరుతో అంతర్జాతీయ స్థాయి ధ్యాన కేంద్రం, ది స్టాట్యూ ఆఫ్ పీస్, ట్రినిటీ పేరుతో వెల్‌నెస్ విలేజ్, బ్రిడ్జ్ ఆఫ్ రికవరీ, త్రివేణి, దివ్యా గురుకుల, బ్రిడ్జి ఆఫ్ డిస్కవరీ.. ఇలా పలు రకాల నిర్మాణాలను అధికారులు ప్రతిపాదించారు. సింగపూర్‌లోని ఫ్లైయర్ జెయింట్ వీల్ 165 మీటర్ల ఎత్తు ఉండగా..

మిగతా 2లో

## ఇంకో పదేండ్లు మేమే అధికారంలో ఉంటాం

**- సీఎం రేవంత్ రెడ్డి**



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ లో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల్లో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి ఒక్క ఏడాదిలోనే ప్రజలకు ఉపయోగపడేలా అన్ని రంగాల్లో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని అన్నారు. విద్యా, ఆరోగ్య రంగాలను బలోపేతం చేసేందుకు.. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, పాఠశాలల నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించామని, ఆసుపత్రులలో పడకల సంఖ్య పెంచామని, వైద్య శాఖలో ఎన్నడూ లేనంతగా వైద్యుల, నర్సుల నియామకాలు పూర్తి చేశామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, వచ్చే సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. సన్నవడ్లు పండిస్తే రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించామని.. రానున్న పదేళ్ళ కాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని.. ఈ పదేళ్ళ కాలంలో

మిగతా 2లో



## 'గృహజ్యోతి' పథకంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** తెలంగాణ ప్రభుత్వం పేదల కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించే లక్ష్యంగా గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ చొరవ కింద, నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే కుటుంబాలకు ఉచిత విద్యుత్ లభిస్తుంది. దీంతో ఈ కుటుంబాలకు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో ఆర్థిక భారం గణనీయంగా తగ్గింది. తాజాగా ఈ పథకంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. బడుగు బలహీన వర్గాల ఇళ్లలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం చేస్తున్న సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ఒక్క హైదరాబాద్‌లోనే 10.52 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, ఇది అద్భుతమైన పరిణామమని సీఎం పేర్కొన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఇందిరమ్మ పరిపాలన వారసత్వాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు.

## ఈ నెల 7 నుంచి సీఎం కప్ క్రీడోత్సవాలు.. 8 తేదీలోపే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** రాష్ట్రంలో ఈ నెల 7 నుంచి జనవరి 2 వరకు సీఎం కప్ -2024 క్రీడోత్సవాలు జరుగనున్నాయి. గ్రామీణ ప్రాంత ప్లేయర్ల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్) చైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు. ఈ క్రీడోత్సవాల్లో 36 ఈవెంట్స్ మూడు దశల్లో నిర్వహించనున్నట్లు శివసేనా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 7, 8 తేదీల్లో

మిగతా 2లో

## పార్లమెంట్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీ చూసిన మోదీ...

**- ఇన్నాళ్లకు గోద్రా నిజం బయటకు వచ్చిందన్న ప్రధాని**



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 2:** ప్రధాని మోదీ సోమవారం పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాన్ని వీక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఎంపీలు, నటీనటులతో కలిసి ప్రధాని సినిమా చూశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా చిత్ర బృందం వీడియోలో ప్రత్యేకంగా కనిపించారు. ఆడిటోరియంలోకి వెళ్లే సమయంలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషితో కలిసి ప్రధాని మోడీ నడుచుకుంటూ వస్తున్న దృశ్యాలు కనిపించాయి. సత్యాన్ని ప్రదర్శించడానికి సినిమా చేసిన ప్రయత్నాలకు

మిగతా 2లో



## రేవంత్.. నీ గురువులకే కేసీఆర్ చుక్కలు చూపించిండు.. నువ్వెంత : ఎమ్మెల్సీ కవిత

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి.. ఆయన ఒక వేగుచుక్క అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిధులు వరదలయ్యి పారేవని, ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని సెటైర్ వేశారు. బంజారాహిల్స్ లోని తన నివాసంలో జరిగిన కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'రాష్ట్రంలో యథా రాజా.. తథా ప్రజా అన్నట్లుగా పాలన కొనసాగుతోంది. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి.. నీ గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్. ఆయన మొక్క అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోం' అని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితను అఖిల భారత పద్మశాలి సంఘం

మిగతా 2లో

### సంక్రాంతి తర్వాత.. గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి పొంగులేటి



2లో

### బరాబర్ నేను క్వార్టర్ తాగినా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో మహిళ హల్‌చల్



2లో




2లో

### రేవంత్ రెడ్డి అపరిచితుడు.. ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దు : హరీశ్‌రావు

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 03 -12-2024




# సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ.. చర్చంతా వాటిపైనే..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 2:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన వివరాలను చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకొచ్చినట్లు సమాచారం.. అంతే కాకుండా తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్టు తెలుస్తోంది.. వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో.. ఎన్నికలు జరగనున్నాయి.. రేపటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ కావడం ఆసక్తి రేపింది.. ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది..

టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది.. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది..

# ట్రాఫిక్ కష్టాలకు చెక్.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండో అతి పెద్ద ఫ్లైఓవర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** ట్రాఫిక్ కష్టాలతో కునారిల్లుతున్న జంటనగరాల వాసులకు మరో శుభవార్త. నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి ఆరాంఘర్ సిక్స్ లేన్ ఫ్లైఓవర్.. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పట్టాలెక్కబోతోంది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమైంది. ఇది భాగ్యనగరంలోనే అతిపెద్ద రెండో ఫ్లైఓవర్. 24 మీటర్ల వెడల్పు, నాలుగు కిలోమీటర్ల పొడవైన ఈ ఫ్లైఓవర్ కోసం 636 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఫ్లైఓవర్‌కు రెండువైపులా ఎనిమిది కిలోమీటర్ల సర్వీస్ రోడ్డు పూర్తి చేయడమే ప్రాజెక్టులో అతి పెద్ద సవాల్. అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేసి సర్వీస్ రోడ్‌ను చకచకా నిర్మిస్తున్నారు.

ఫ్లైఓవర్ పనులు దాదాపుగా 90 శాతం పూర్తయ్యాయి. హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో కలిసి బల్దియా కమిషనర్ ఇటీవలే పనులను పర్యవేక్షించారు. నాలుగు రోజుల్లో సర్వం సిద్ధమై.. సీఎం చేతుల మీదుగా ప్రజలకు అంకితం అవుతుంది. నగరం అంతటా పట్టణాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ఫ్లై ఓవర్ వల్ల శాస్త్రిపురం, కాలాపత్తర్ వంటి కీలకమైన జంక్షన్‌లలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

ఇది గనుక అందుబాటులోకి వస్తే.. జూపార్క్ నుంచి ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు వెళ్లేవారికి ట్రాఫిక్‌ఇబ్బందులు తప్పుతాయి. తాడ్‌బన్, దానమ్మ హట్స్, హసన్ నగర్ జంక్షన్లలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఇక ఆగాల్సిన పనే ఉండదు. జూపార్క్‌కు వచ్చే సందర్శకులు, పాతబస్తీ వైపు వెళ్లే వాహనాలకు ప్రయాణం సులభతరం అవుతుంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటింది: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 2:** సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి ప్రజలకు ఓ వరంలా మారిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబర్ పేట నియోజకవర్గం పలు ప్రాంతాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.5లక్షల65 వేల విలువగల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# నడ్డాను కలిసిన ఏడెల్లి అజయ్ కుమార్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 2:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నడ్డా పుటిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... లారీ దూసుకొచ్చి ఆరుగురు మృతి

**ఇయ్యాల్టి న్యూస్, చేవెళ్ల, డిసెంబర్ 2:** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా లారీ వారి మీదకు దూసుకెళ్లింది. లారీ తమ వైపుకు దూసుకు రావడం చూసిన కూరగాయల విక్రయదారులు అక్కడి నుంచి పరుగు పెట్టారు. అయితే వేగంగా వచ్చిన లారీ పలువురు పైనుంచి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓ చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. లారీ ఎంత వేగంతో వస్తుందంటే... ఆ వేగానికి అది ఢీకొట్టిన చెట్టు కూడా కూలిపోయింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గుర్తించిన కూరగాయల వ్యాపారులు పరుగు పెట్టారు. కానీ కొంతమంది



మృత్యువాత పడ్డారు. కాగా.. ఆలూరు స్టేజ్ వద్ద జరిగిన ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అజాద్ నగర్, ప్రేమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 2:** అంబర్ పేట నియోజకవర్గం అంబర్ పేట డివిజన్ ఆజాద్ నగర్ అండ్ ప్రేమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం ప్రేమ్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా -పాష, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కారంగుల లింగారావు, జనరల్ సెక్రెటరీగా వి అడ్వకేట్ రఘు, ట్రెజరర్లుగా బి.రత్నాకర్, బి.వెంకటేశ్, వైస్ ప్రెసిడెంట్లుగా కమతం శ్రీనివాసరావు, జాఫర్, తిరుపతి గుప్తా, మనోజ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీలుగా సురేష్ చారి, రహీం, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా పి. శ్రీకాంత్, సంసోన్, సలహాదారులుగా శివకుమార్ యాదవ్, ఎస్. శ్రీనివాస్, సూరి తదితరులు ఎన్నికయ్యారు.

# త్రివేణి సంఘమంగా బాపూ ఘాట్..

దుబాయ్ ఐ జెయింట్ వీల్ 250 మీటర్ల ఎత్తులో ఉంది. బాపూ ఘాట్ వద్ద నిర్మించే వీల్ ఆఫ్ లైఫ్‌ను ఇంకా ఎత్తుతో నిర్మించాలనేది ప్రభుత్వ ప్రతిపాదన. త్వరలోనే అందుకు సంబంధించిన డీపీఆర్ పూర్తవుతుందని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా, బాపూ ఘాట్ వద్ద మూసీ ప్రాంత అభివృద్ధికోసం ఇటీవల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ కలిశారు. 222.27 ఎకరాల రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ఈ విషయంలో రక్షణశాఖ నుంచి సానుకూలత వ్యక్తమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ఈ నెల 7 నుంచి సీఎం కప్ క్రీడోత్సవాలు.. 8 తేదీలోపే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్

గ్రామ పంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ నెల 7, 8 లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని క్రీడాకారులకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఇవాళ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. గ్రామీణ క్రీడాకారులు తమ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది. ఈ నెల 7, 8 తేదీల్లో మొదటగా గ్రామ స్థాయిలో పోటీలు, 10-12 వ తేదీల్లో మండల స్థాయిలో, 16-21 తేదీల్లో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు. వీటిలో పాల్గొనే ప్లేయర్లు వెబ్‌సైట్‌లో తమ సమాచారాన్ని పొందుపరుచుకోవాలి

# ఇంకో పదేండ్లు మేమే అధికారంలో ఉంటాం: సీఎం రేవంత్ రెడ్డి

బోనస్ కొనసాగిస్తామని ప్రకటించారు. ఎవ్వరు ఎంత భయపెట్టినా మీరు సన్నవడ్లు పండించడానికి వెనుకాడాల్సిన పని లేదని ధైర్యం చెప్పారు. గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారని, కాని వారి పండిస్తే బోనస్ ఇస్తామని తాము అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది దేశంలోనే తెలంగాణ రికార్డ్ స్థాయిలో వరి ధాన్యాన్ని పండించిందని వెల్లడించారు. ఉత్సవాలలో భాగంగా.. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ లో హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో 213 అంబులెన్స్ లకు సీఎం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను, 33 మైత్రి ట్రాన్స్ జెండర్ల క్లినిక్స్ ను వర్చువల్ గా ప్రారంభించారు.

# బరాబర్ నేను క్వార్టర్ తాగినా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో మహిళ హల్‌చల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** మందు తాగి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఓ మహిళ.. రచ్చ రచ్చ చేసింది. తాను తాగినా అని.. అయితే ఏంటి? అంటూ హంగామా చేయడంతో పోలీసులే అవాక్కయ్యారు. ఈ ఘటన హైదరాబాద్‌లో ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. మద్యం సేవించి పీఎస్‌కు వచ్చిన ఆమె.. పోలీసులు బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్ష చేస్తుంటే వాగ్వాదానికి దిగింది. 'అవును నేను క్వార్టర్ తాగిన ఏం చేస్తారో చేసుకోండి' అని బెదిరింపు ధోరణి ప్రదర్శించింది. మద్యం మత్తులో స్థానికులతో ఆమె గొడవకు దిగింది. ఇలా ఫిర్యాదు చేయడం ఆమెకు అలవాటుగా మారిందని పోలీసులు తెలిపారు. ఆమెను రామంతాపూర్‌లోని వివేక్‌నగర్‌కు చెందిన మహిళగా గుర్తించారు. బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షించేందుకు పోలీసులు ప్రయత్నించగా వారికి చుక్కలు చూపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది.

# రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల కీలక భేటీ.. విభజన సమస్యలపై చర్చ



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 2:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యల పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇప్పటికే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హైదరాబాద్ లో ఒకసారి భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలనే దానిపై వీరిద్దరూ ప్రాథమిక చర్చలు జరిపారు. తాజాగా సోమవారం ఇరు రాష్ట్రాల సీఎస్ లు భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో వీరి సమావేశం కొనసాగింది. విభజన అంశాలపై ఏపీలో జరుగుతున్న తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలపై అధికారుల కమిటీ చర్చించారు. 2024 జూలై 5న రెండు రాష్ట్రాల సీఎంల సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై మరింత లోతుగా వీరు చర్చించినట్లు సమాచారం.

# రేవంత్ రెడ్డి అపరిచితుడు.. ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దు : హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** సీఎం రేవంత్ రెడ్డి అపరిచితుడు అని, ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు సూచించారు. చైతన్యవంతులైన ప్రజలు ఇకనైనా ఇటువంటి రెండు నాల్కల ధోరణి గల నాయకులను నమ్మి మోసపోవద్దని, మోసపోతే ఎంతో గోస పడుతరని చెప్పాలనేది నా ఆరాటం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. రాజకీయ నాయకులను ప్రజలు నిశితంగా పరిశీలిస్తుంటారు. రాజకీయ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని బాధ్యతగా మాట్లాడాలి.. మెలగాలి. ప్రజలు పిచ్చోళ్లు మనం ఏదైనా మాట్లాడొచ్చు.. నరం లేని నాలుక ఏదైనా మాట్లాడొచ్చు అని ఆయన మాట్లాడుతున్నాడు.

మోసం చేయడం మాకు అలవాటు, మోసపోవడం ప్రజలకు అలవాటు అని నిస్సంకోచంగా చెప్పిండు రేవంత్ రెడ్డి. ఇక్కడ డబుల్ స్టాండర్డ్ లేదు.. ఆయన మనసులో ఉన్నది చెప్పినట్టు ఉండు. నా ప్రయత్నం అంతా రేవంత్ నిజ స్వరూపం ప్రజలకు చూపించాలన్నదదే తపన అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రేవంత్.. నీ గురువులకే కేసీఆర్ చుక్కలు చూపించిండు.. నువ్వెంత : ఎమ్మెల్సీ కవిత

నాయకులు కలిశారు. కులగణనపై ఇటీవల బీసీ డెడికేటెడ్ కమిషన్ కు నివేదిక అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ 'బ్రిటిష్ పాలనలో కూడా లేని చేనేతపై పన్నును ప్రధాని మోదీ జీఎస్టీ విధించడం దౌర్భాగ్యం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ తరఫున చేనేతపై జీఎస్టీని రీయింబర్స్ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీని విస్మరించడం శోచనీయం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చేనేతపై కేంద్రం విధిస్తున్న జీఎస్టీని రీయింబర్స్ చేయాలి' అని డిమాండ్ చేశారు..

# పార్లమెంట్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీ చూసిన మోదీ...

ప్రధాని మోడీ ప్రశంసించారు. "ఈ నిజం బయటకు రావడం మంచిది, అది కూడా సాధారణ ప్రజలు చూసే విధంగా. ఒక నకిలీ కథనం పరిమిత కాలం వరకు మాత్రమే కొనసాగుతుంది. అంతిమంగా వాస్తవాలు ఎప్పటికీ బయటకు వస్తాయి! " అంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ధీరజ్ సర్నా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విక్రాంత్ మాస్సే, రిధి డోగ్రా, రాశి ఖన్నా నటించారు. ఫిబ్రవరి 27, 2002న గుజరాత్‌లోని గోధ్రా స్టేషన్‌కు సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లోని %హా%-6 కోచ్‌లో జరిగిన విషాదకరమైన దుర్ఘటనకు సంబంధించిన విశేషాలను చిత్రంలో చూపించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యోగి ఆదిత్యనాథ్, గోవాకు చెందిన ప్రమోద్ సావంత్‌తో సహా ముఖ్యమంత్రులు కూడా ఈ చిత్రాన్ని మెచ్చుకున్నారు.

కొన్ని రాష్ట్రాలు వీక్షకుల సంఖ్యను ప్రోత్సహించడానికి పన్ను రహితంగా చేయాలని నిర్ణయించాయి. ప్రముఖ నాయకులు మరియు నటీనటులు 2002 నాటి గోధ్రా సంఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రధానంగా హైలెట్ అయ్యాయి.


# సంక్రాంతి తర్వాత.. గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి పొంగులేటి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 2:** తెలంగాణ రైతులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ తర్వాత రాష్ట్ర రైతులకు రైతు భరోసా ఇస్తామని ప్రకటించారు. డిసెంబర్ 5వ తేదీన యాప్‌ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని అన్నారు.

ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని వెల్లడించారు. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతూ నిరుద్యోగుల కళ్లలో ఆనందం చూస్తున్నామని అన్నారు. ఇప్పటికే 50 వేల మందికి నియామక పత్రాలు అందించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఆరోగ్యశాఖ పై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. కావాలనే గురుకులాలపై కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# నష్టాల్లో ప్రారంభమై.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. సోమవారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు... మధ్యాహ్నం తర్వాత మళ్లీ పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి కంపెనీల షేర్లు మార్కెట్లను ముందుండి నడిపించాయి. సెన్సెక్స్ మరోసారి 80 వేల మార్కును అధిగమించింది. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 445 పాయింట్లు లాభపడి 80,248కి ఎగబాకింది. నిఫ్టీ 144 పాయింట్లు పెరిగి 24,276 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:అల్ట్రాటెక్ సిమెంట్ (3.93%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (2.47%), అదానీ పోర్ట్స్ (2.18%), టెక్ మహీంద్రా (1.81%), టైటాన్ (1.73%). టాప్ లూజర్స్: ఎన్టీపీసీ (-1.55%), కొటక్ బ్యాంక్ (-0.70%), హిందుస్థాన్ యూనిలీవర్ (-0.69%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.60%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-0.49%).



## భార్యను, అత్తను నరికి చంపిండు...ఎందుకంటే?




**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 2:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో తన ప్రేమికుడితో ఫోన్‌లో మాట్లాడిందనే కారణంతో ఓ భర్త తన భార్యను, అత్తను హత్య చేశాడు. ఆదివారం రాత్రి భర్త ఇంటికి రాగా, భార్య ప్రేమికుడితో మాట్లాడుతూ కనిపించింది. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి గొడవ దాకా వెళ్లింది. ఇంతలో భార్య తల్లి అడ్డుకోవడంతో ఆగ్రహించిన భర్త పదునైన ఆయుధంతో ఇద్దరినీ నరికి చంపాడు. నిందితుడైన భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చాకేరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో నివాసముంటున్న జోసెఫ్ పీటర్ మెటల్ ప్రింటింగ్ చేసేవాడు. అతని భార్య కామిని ఇంట్లో అతనితో కలిసి ఉండేది. వీరిద్దరూ 2017లో పెళ్లి చేసుకున్నారు. 10 రోజుల క్రితం పీటర్ అత్త పుష్ప కూడా లక్నో నుంచి వీరి వద్దకు వచ్చింది. పీటర్ భార్య కామిని ఢిల్లీలోని స్నేహితుడితో తరచూ మొబైల్‌లో మాట్లాడుతుండటంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఆదివారం రాత్రి పీటర్ ఇంటికి తిరిగి రాగా.. కామిని మొబైల్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నట్లు చూశాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. భర్త భార్యను కొట్టాడు. కూతురిని కాపాడేందుకు అత్త రావడంతో పీటర్ ఆగ్రహం మరింత పెరిగింది. పదునైన ఆయుధంతో భార్య, అత్తను హత్య చేశాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. వారిద్దరినీ హత్య చేసిన తర్వాత కూడా ఇంట్లో నుంచి పారిపోకుండా లోపల నుంచి తలుపులు మూసేసి దాదాపు అరగంట సేపు వారి మృతదేహాల దగ్గర కూర్చొని చూస్తూ ఉండిపోయాడు. ఇరుగుపొరుగు వారి సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తలుపులు బద్దలు కొట్టారు. లోపలికి వెళ్లి చూడగా పీటర్ ఇద్దరి మృతదేహాల దగ్గర కూర్చొని ఉన్నాడు. పీటర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పీటర్ తన నేరాన్ని అంగీకరించాడు.

## భారత్‌లో పర్యటించండి.. పుతిన్‌కి మోదీ వెల్ కమ్ ..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 2:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానించినట్లుగా ఆ దేశం ప్రకటించింది. 2025లో ఈ పర్యటనకు సంబంధించిన తేదీలను నిర్ణయించనున్నట్లుగా క్రెమ్లిన్ సహాయకుడు యూరీ ఉసాకోవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. పుతిన్, పీఎం మోడీ ఏడాదికి ఒకసారి సమావేశాలు నిర్వహించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారని, ఈ సారి రష్యా వంతు అని భారతదేశంలోని రష్యా రాయబార కార్యాలయం తెలిపింది. "మా నాయకులు ఏడాదికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని ఒప్పందం ఉంది. ఈసారి ఇది మా వంతు", ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానాన్ని అందుకున్నాము, మేమే దానిని ఖచ్చితంగా సానుకూలంగా పరిశీలిస్తాము అని ఆయన వెల్లడించారు. 2025 ప్రారంభంలో తేదీలు కనుగొంటామని అన్నారు. 2022లో ఉక్రెయిన్, రష్యా మధ్య వివాదం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌లో తొలిసారి పర్యటించబోతున్నారు. ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడానికి భారత్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ఇటీవల రష్యా పర్యటనలో ప్రధాని మోడీ అన్నారు. శాంతి, దౌత్యమార్గాల్లో సమస్యను ఇరు దేశాలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ ఏడాది, రష్యా-భారత్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు జూలైలో మోడీ మాస్కో వెళ్లారు. ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాల గురించి చర్చించారు. భారతదేశం-రష్యా సంబంధాలను పెంపొందించడంలో చేసిన కృషికి గానూ ప్రధాని మోదీకి రష్యా అత్యున్నత జాతీయ పురస్కారం "ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్" కూడా లభించింది. అక్టోబర్ నెలలో బ్రిక్స్ సమావేశంలో కోసం మరోసారి మోడీ రష్యాలోని కజాన్‌కి వెళ్లారు. పుతిన్, మోడీల మధ్య మరోసారి సమావేశం జరిగింది.

## అధ్యక్ష పదవిని వదిలే ముందు.. జో బైడెన్ సంచలన నిర్ణయం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరి కొద్ది రోజుల్లో అధ్యక్ష పదవిని వదులుకోనున్నారు. గతంలో అక్రమంగా తుపాకీ కలిగి ఉండటం, పన్ను ఎగవేత కేసులో ఆయన తన కుమారుడికి క్షమాభిక్ష ప్రసాదించారు. తన కొడుకు క్షమాపణ కోసం అధ్యక్ష పదవిని ఉపయోగించబోనని ఇచ్చిన హామీపై యూటర్న్ తీసుకున్నారు. ఇది మాత్రమే కాదు.. ఈ క్షమాపణ నేరానికి శిక్ష పడకుండా హంటర్‌ను కాపాడుతుంది. కోర్టు విచారణ రద్దు చేయబడుతుంది. హంటర్ బిడెన్ ఉక్రేనియన్ గ్యాస్ కంపెనీ బురిస్మా బోర్డులో పనిచేసిన కాలాన్ని కూడా క్షమాపణ కవర్ చేస్తుంది. ఈ పదవి విదేశీ వ్యాపార ఒప్పందాలపై విచారణకు సంబంధించినది. వైట్ హౌస్ నుంచి బైడెన్ ప్రకటన విడుదల చేశాడు.."ఈ రోజు నేను నా కొడుకు హంటర్ కోసం క్షమాపణపై సంతకం చేశాను. నేను బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి నేను న్యాయ శాఖకు సంబంధించి జోక్యం చేసుకోనని చెప్పాను. నా హామీని సరిగ్గా నిలబెట్టుకున్నాను. అంతేకాదు నా కుమారుడిని టార్గెట్ చేస్తూ తప్పుడు కేసులు పెట్టారు. నా కుమారుడు హంటర్ ను అన్యాయంగా విచారించే సమయంలోనూ నేను చూస్తూ ఉండిపోయా. ఈ కేసుల్లో అతడికి క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించుకున్నా. ఒక తండ్రిగా, అధ్యక్షుడిగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నానో అమెరికా ప్రజలు అర్థం చేసుకుంటారని భావిస్తున్నా." అని పేర్కొన్నారు.

# దేవుడా ఆ తల్లికి ఎందుకంత శిక్ష వేశావ్..?.. పాపం... మాటలకందని విషాదం ...


**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 2:** దైవ దర్శనానికి వెళ్తుండగా లారీ రూపంలో ఆ ఇంటి దీపాన్ని ఆర్పేసింది కరుణలేని విధి. వచ్చీరాని మాటలతో తప్పటడుగులు వేస్తూ తమ కళ్లముందు తిరుగుతూ సందడి చేసిన తన గారాల పట్టి.. చూస్తుండగానే అశువులు బాయడం చూసిన ఆ తల్లి గుండె విలవిలలాడింది. రోడ్డుపైనే బిడ్డను ఒళ్లో పెట్టుకుని గుండెలు బాదుకుంటూ రోధించిన తీరు ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సత్తుపల్లి మండలం జగన్నాథపురానికి చెందిన ఊకే రాజు, ఏపీలోని నర్సీపట్నానికి చెందిన గుడివాడ ప్రసాద్‌లు కిష్టారంలోని సింగరేణి ఓసీ ఓబీ క్యాంపులో మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. వీరిద్దరూ తమతమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాలని అనుకున్నారు. ఈ క్రమంలో నర్సీపట్నంలోని తన భార్య రాజ్యలక్ష్మి, కుమార్తెలు నిహిత, విఘ్నేశ్వరిలను తీసుకుని రెండు రోజుల క్రితం సత్తుపల్లికి వెళ్లాడు. అక్కడి నుంచి స్నేహితుడు రాజు



కుటుంబంతో, ప్రసాద్ కుటుంబం కూడా ఆదివారం తిరుమలకు బయల్దేరారు.వారు ఆదివారం తొలుత విజయవాడకు, అక్కడి నుంచి తిరుపతికి వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. దీనిలో భాగంగా ఉదయం 7 గంటల సమయంలో రాజు, తన భార్య స్వరూపారాణి, కుమారులు యశ్వంత్ (5), దీక్షిత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై జగన్నాథపురం నుంచి కిష్టారంలోని ఓబీ క్యాంపు వద్దకు చేరుకున్నారు. అప్పటికే ప్రసాద్ కుటుంబం అక్కడకు చేరుకుని, రాజు కుటుంబం కోసం వేచి చూస్తున్నారు. రాజు కుటుంబం బస్టాండుకు వెళ్లే క్రమంలో జాతీయ రహదారి పక్కన నిలుచుని ఉండగా లారీ రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. వారి వెనక నుంచి వేగంగా వచ్చిన ఓ లారీ వేగంగా వారిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజు కుమారుడు యశ్వంత్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ప్రసాద్ నాలుగేళ్ల కుమార్తె నిహితకు తీవ్ర గాయాలయ్యాయి. వీరితోపాటు అక్కడికి వచ్చిన ప్రదీప్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను హుటాహుటీన సత్తుపల్లి సీహెచ్‌సీకి తరలించారు. వీరిలో నిహిత పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. కుమారుడు యశ్వంత్ కళ్లముందే మృతి చెందడంతో తల్లిదండ్రులు అల్లాడిపోయారు. వారి రోదనలు ప్రతి ఒక్కరినీ కలచివేశాయి.

# మరికాసేపట్లో పెండ్లి.. పీటలపై పెళ్లి కొడుకు ఏం చేశాడంటే...!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 2:** ఎవరి జీవితంలోపైనా జరిగే అత్యంత ముఖ్యమైన ఘట్టాల్లో పెళ్లి ముచ్చట ఒకటి. చిరకాలం గుర్తుండి పోయేలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. తమ స్థాయికి తగ్గట్టు పెళ్లి తంతులో ప్రతిదీ ప్రత్యేకంగా ఎంతో శ్రద్ధతో ఏర్పాట్లు చేస్తుంటారు. అలాగే పెళ్లిళ్లలో సరదా పనులు చేసే వారు కూడా ఉంటారు. పెళ్లికి వచ్చిన బంధుజనం సాధారణంగా చిలిపినులు చేస్తూ అందరినీ ఆటపట్టిస్తుంటారు. అయితే ఈ వివాహ వేడుకలో మాత్రం చేయాల్సిన అల్లరి అంతా పెళ్లి కొడుకే కానిచ్చేస్తున్నాడు. మరికాసేపట్లో పెళ్లి. బంధువుల హడావుడి, పిల్లల సందడితో మండపం అంతా కలకలలాడుతోంది. మరికాసేపట్లో మంగళ ధారణ జరగనుండగా.. మండపంలో పీటలపై కూర్చున్న పెళ్లి కొడుకు మాత్రం వేరే పనిలో యమ బిజీగా ఉన్నాడు. తన ముందున్న పురోహితుడు వేద మంత్రాలు చదువుతుంటే మండపం



వెనుక ఇతగాడు చేసిన పని అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఏం చేశాడంటే.. పీటలపై కూర్చున్న పెళ్లి కొడుకు మండపంపైనే వెనుకకు తిరిగి ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్ ఆడుతూ కనిపించాడు. మండపం వెనుక ఉన్న తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఫోన్‌లో లూడో గేమ్ ఆడుతూ ముందు జరుగుతున్న పెళ్లి తంతును మర్చిపోయాడు. ఈ దృశ్యం కెమెరాకు చిక్కడంతో.. ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అంతే అది కాస్తా వైరల్గా మారింది. ఇక ఈ ఫొటో చూసిన నెటిజన్లు ఫన్నీగా కామెంట్స్ చేస్తూ.. రెచ్చిపోతున్నారు. 'బ్రోకి తన ప్రయారిటీస్ తనకు ఉన్నాయంటూ' కామెంట్లు పెడుతున్నారు. వరుడు ఊహించని రీతిలో వినోదంలో మునిగిపోవడం చూసి నెటిజన్లు నవ్వకుండా ఉండలేకపోతున్నారు. ఇది ఎక్కడ జరిగిందో తెలియదు గానీ ప్రస్తుతం ఈ ఫొటో మాత్రం నెట్టింట వైరల్‌గా మారింది. ఇక పెళ్లి వేడుకల్లో జరిగే ఇలాంటి ఫన్నీ ఇన్సిడెంట్స్‌కు సంబంధించిన వీడియోలు, ఫొటోలూ నెట్టింట తెగ వెరల్ అవుతుంటాయన్న సంగతి తెలిసిందే.

## కేంద్ర పరిశీలకులుగా నిర్మలమ్మ, విజయ్ రూపానీ! షిండే కుమారుడికి కీలక పదవి?

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, డిసెంబర్ 2:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపిక బాధ్యతలు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రుపానీకి కేంద్రం బాధత్యలు అప్పగించింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చి 9 రోజులైంది. కానీ కొత్త ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు ఏర్పడ లేదు. మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. బీజేపీ 132 సీట్లు సాధించింది. దీంతో ముఖ్యమంత్రి పీఠం తమకే కావాలని కమలనాథులు పట్టుబడుతున్నారు. కానీ బీహార్ ఫార్ములా ప్రకారం తమకే సీఎం పదవి ఇవ్వాలంటూ శివసేన అడుగుతోంది. ఇలా ఇరుపక్షాల గజిబిజితో హైకమాండ్ కూడా ఏం తేల్చలేకపోతుంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపిక కోసం కేంద్ర పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని కేంద్రం ఏర్పాటు చేసింది. మరోవైపు డిసెంబర్ 5న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని బీజేపీ ఇప్పటికే ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో సీఎం అభ్యర్థిని కేంద్ర పరిశీలకులు ప్రకటించే ఛాన్సుంది. ఇదిలా ఉంటే బీజేపీ అభ్యర్థే ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం ఉంది. బీజేపీ ఆధ్వర్యంలో



ఏర్పడే ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేకు కీలక పదవి అప్పగించే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. శ్రీకాంత్ షిండేకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. ఈ మేరకు శివసేనను పరిశీలకులు ఒప్పించే అవకాశం ఉంది. మొత్తానికి మరికొన్ని గంటల్లో ఈ మహా సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై శ్రీకాంత్ షిండే స్పందించారు. అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. ఎలాంటి పదవిని ఆశించడం లేదని.. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే కేంద్ర మంత్రి పదవి ఇస్తామని చెప్పారని.. అందుకు నో చెప్పినట్లు గుర్తుచేశారు. తాజాగా మరోసారి డిప్యూటీ సీఎం పదవిపై జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. మరోవైపు మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ఖరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన పేరును అధికారికంగా ప్రకటించే ఛాన్సుందని సమాచారం. కానీ షిండే ఆరోగ్యం బాగోలేనందున మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దేవేంద్ర ఫడ్నవీస్ 2014 నుంచి 2019 వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2019 అక్టోబర్‌లో రెండోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే.. కేవలం మూడు రోజులు మాత్రం సీఎంగా పని చేశారు. అనంతరం ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక 2022 నుంచి మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా వ్యవహరించారు. మరోసారి బీజేపీ అత్యధిక సీట్లు సంపాదించిన కారణాన దేవేంద్ర ఫడ్నవిస్‌కి ముఖ్యమంత్రి పీఠం దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకు తేదీలు ఖరారు

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 2:** పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకు విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే వారం రాజ్యాంగంపై చర్చకు లోక్‌సభ , రాజ్యసభ ఎంపీలందరూ అంగీకరించారు. సోమవారం స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం రాజ్యాంగంపై చర్చ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ప్రకటించారు. లోక్‌సభలో డిసెంబర్ 13, 14 తేదీల్లో, రాజ్యసభలో 16, 17 తేదీల్లో రాజ్యాంగంపై చర్చ జరుగుతుందని స్పష్టం చేశారు. చర్చ అనంతరం రాజ్యాంగంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నట్లు తెలిసింది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకుండానే వాయిదాలు పడుతుండటంపై విపక్ష కూటమి ఎంపీలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదానీ వ్యవహారం, మణిపూర్ పరిస్థితి, సంభాల్ ఘటన, అజ్మేర్ ఘటన, నిరుద్యోగం మొదలైన అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని



ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని, కానీ ప్రభుత్వానికి మాత్రం వీటిపై చర్చ ఇష్టంలేదని విమర్శిస్తున్నారు. వీటితోపాటు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రెండు రోజులపాటు రాజ్యాంగంపై ప్రత్యేకంగా చర్చ చేపట్టాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని, అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినా ఎప్పుడు చర్చ చేపడుతారనే విషయం మాత్రం ఇంకా వెల్లడించలేదని జైరామ్ రమేష్ మండిపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజ్యాంగంపై చర్చకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL


https://epaper.eyyaltynews.com/

'చూసి ముర్వాలె'

మంగళవారం 03 -12-2024




## నేను హైదరాబాద్‌లోనే ఉన్నా.. ఎక్కడికి పారిపోలా : రామ్‌గోపాల్ వర్మ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. తన ఎక్స్ అకౌంట్ లో వేల పోస్టులు పెట్టానని చెప్పాడు. వాటిలో కొన్నింటి వల్ల నలుగురి మనోభావాలు దెబ్బతిన్నాయని ఏడాది తర్వాత స్పందించారని, తనపై కేసు పెట్టినట్లుగా తెలిపారు. సంవత్సరం తర్వాత నాలుగైదుగురు ఒకే సారి మేల్కొనడం ఏంటీ అని ప్రశ్నించారు. వివిధ జిల్లాల్లో తనపై కేసులు పెట్టారన్నారు. నా పని వల్ల నేను హాజరుకాలేనని కోర్టుకు విజ్ఞప్తి చేసుకున్నాను. నన్ను అరెస్టు చేస్తారని పోలీసులతో కలిసి కొన్ని మీడియా సంస్థలు నా డెన్ కు వచ్చారు. నేను డెన్ లో లేకపోవడంతో పరారీలో ఉన్నాడని, మంచం కింద దాక్కున్నాడని మీడియా కథలు అల్లింది. నా అరెస్టు గురించి ఏ పోలీసు అధికారి చెప్పలేదు. న్యూస్ లేకపోతే న్యూస్ ను సృష్టిస్తున్నారు, నా విషయంలో అదే జరిగింది. సోషల్ మీడియాలో టూమచ్ చేయవద్దంటారు. అది ఎలా చెబుతారు. ఒక కార్టూన్ పోస్టును అనే రకాల కోణిల్లో ఆపాదించుకోవచ్చు. సోషల్ మీడియా కంటే డేంజర్ మేన్ స్ట్రీమింగ్ మీడియా తయారైంది. మేన్ స్ట్రీమింగ్ మీడియాకు లెక్చర్ ఇవ్వడం నా ఉద్దేశం కాదు . నన్ను కోడ్ చేస్తూ మేన్ స్ట్రీమింగ్ మీడియా కూడా పోస్టులు పెడుతుంది అని వర్మ అన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని వర్మ చెప్పాడు. తనను నాగార్జున, ప్రకాశ్ రాజ్ దాచిపెట్టారని మీడియా అసత్య ప్రచారం చేసిందన్నారు. తన గురించి ఎన్నో రకాలుగా బూతులు తిడుతూ మీమ్స్ పెడతారన్నారు. అమెరికా లాంటి దేశం కూడా మీమ్స్ ను నియంత్రించలేకపోయిందన్నారు.

## స్టైలిష్ లుక్స్‌తో అదరగొడుతూ... యాంకర్ ప్రవంతి..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** తాజాగా యాంకర్ ప్రవంతి ఇలా స్టైలిష్ లుక్స్ తో అదరగొడుతూ ఫోటోలు షేర్ చేసింది. ఇవి నెట్టింట్లో వైరల్ గా మారాయి

రాజాసాబ్ టీజర్, మాస్ సాంగ్ వచ్చేస్తున్నాయి..

## ప్రభాస్ ఫ్యాన్స్ రెడీనా..?



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** గ్లోబల్ స్టార్ ప్రభాస్ తొలిసారి హార్రర్ కామెడీ జోనర్‌లో చేస్తున్న సినిమా రాజాసాబ్ . మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఫినిషింగ్ టచ్‌లో ఉంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో అభిమానులకు విజువల్ ట్రీట్ అందించేందుకు రెడీ అవుతున్నాడని చెబుతోంది. ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. తాజాగా రాజాసాబ్ టీజర్, మాస్ సాంగ్ అప్‌డేట్స్ వచ్చేశాయి. ఈ మూవీ టీజర్‌ను క్రిస్మస్ కానుకగా లాంచ్ చేయబోతుండగా.. మాస్ సాంగ్‌ను సంక్రాంతి కానుకగా జనవరి 14న లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ లెక్కన ప్రభాస్ అభిమానులకు బ్యాక్ టు బ్యాక్ ట్రీట్స్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారని తాజా వార్త క్లారిటీ ఇచ్చేస్తుంది. రాజాసాబ్ మోషన్ పోస్టర్ ఇప్పటికే రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ మూవీలో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



సుకుమార్ లేకపోతే నేను లేనే లేను..

## అల్లు అర్జున్ భావోద్వేగం..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** ఇప్పుడు ఎక్కడ చూసిన పుష్ప 2 ఫీవర్ కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో విడుదల చేయనుండడంతో ప్రమోషన్స్ సైతం అదే రేంజ్ లో జరుగుతున్నాయి. ఇప్పటికే పాట్నా, చెన్నై, కొచ్చి, ముంబైలలో ఈ మూవీ ఈవెంట్స్ గ్రాండ్ గా జరగ్గా.. ఇప్పుడు హైదరాబాద్ లో పుష్ప 2 ఈవెంట్ నిర్వహించనున్నారు. పుష్ప 2 వైల్డ్ ఫైర్ పేరుతో యూసుఫ్ గూడ పోలీస్ గ్రౌండ్ లో ఈరోజు సాయంత్రం 6 గంటలకు ఈ వేడుక స్టార్ట్ అయ్యింది. ఇప్పటికే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. అలాగే దాదాపు 100 మంది పోలీసులు ఈ వేడుకకు బందోబస్తే చేస్తున్నట్లు సమాచారం. ఈవెంట్ చుట్టుపక్కల ప్రదేశాలు అన్ని పోలీసు కనుసన్నల్లోనే ఉన్నాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు.. అలాగే భారీగా తరలివస్తున్న ఫ్యాన్స్ క్రౌడ్ కంట్రోల్ చేస్తున్నారు.పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్లో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. 1200 పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నామని అన్నారు. పుష్ప 2 సినిమా నా జీవితానికి చాలు అని అన్నారు. సుకుమార్ లేకపోతే నేను లేనే లేను అని భావోద్వేగానికి గురయ్యారు బన్నీ. చిత్ర దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ.. "నేను బన్నీని ఆర్య నుండి చూస్తున్నాను. తను ఎలా ఎదుగుతున్నాడు చూస్తూనే వచ్చాను. తనని వ్యక్తిగా, ఒక ఆర్టిస్టుగా చూసాను. ఈ పుష్ప అనే సినిమా ఇలా వచ్చింది అంటే దానికి కారణం కేవలం నాకు బండికి ఉన్న ఒక బాండింగ్ కారణంగానే. బన్నీ ఒక సీన్ కోసమో లేదా ఒక సాంగ్ కోసమో కాదు, ఒక ఎక్స్ప్రెషన్ కోసం కూడా ఎంతో కష్టపడతాడు. అది ఎంత చిన్నదైనా సరే చాలా శ్రద్ధతో చేస్తాడు. కేవలం నీ మీద ప్రేమతోనే ఈ సినిమా నేను తీశాను. నీతో ఈ సినిమా గురించి మాట్లాడినప్పుడు నా దగ్గర పూర్తి కథ లేదు.

## వెరైటీ చీరకట్టులో తేజస్వి .. అందాల ఆరబోత.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** తెలుగు భామ తేజస్వి మడివాడ తాజాగా ఇలా వెరైటీగా తెలుపు చీరలో తన అందాల ఆరబోతతో అలరిస్తుంది. అవి చూసి నెటిజన్లు వావ్ అంటున్నారు.

## అందాలతో అబ్బా అనిపిస్తూ... హెబ్బా పటేల్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02 :** హీరోయిన్ హెబ్బా పటేల్ తాజాగా ఇలా మెరూన్ కలర్ డ్రెస్ లో అందాలతో అలరిస్తూ ఫొటోలు షేర్ చేసింది. అందాలతో అబ్బా అనిపిస్తున్నవంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

## అదిరేటి డ్రెస్ నేహా శర్మ వేస్తే... పోరగాళ్ల గుండెల్లో దడే



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 02:** చిరుత హీరోయిన్ నేహా శర్మ డ్రెస్సింగ్ స్టైల్ ముందు బాలీవుడ్ బ్యూటీలు ఎవరు పోటీ ఇవ్వలేరు. నేహా శర్మ లేటెస్ట్ మోడ్రన్ డ్రెస్ ఫోటోలు చూడండి.


PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.

**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com